జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖిమ్మం
గురువారం 19 నవంబర్ 2026 పేజీలు : 8

అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

ఈ నెల 20, 21 తేదీల్లో భారీ వర్ష సూచన

అధికారులందరూ హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉండాలి

12





ప్రజలు మనసెరిగిన ప్రజా ప్రభుత్వం

కాంగ్రెస్ ప్రభుత్వం





కుల మత రాజకీయాలకు అతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు

రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల కొత్త పెన్షన్ల మంజూరు.. అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు

కల్లూరు పట్టణ అభివృద్ధికి రూ.15 కోట్లు..

మహిళా సంఘాలకు 33 నెలల్లో రూ.73 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు

నూతన చేయూత పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన మంత్రి

కల్లూరు, నవంబర్ 18 (ప్రజాజ్యోతి)

రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన పేదలకు 4.50 లక్షల నూతన పెన్షన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి విడతలవారీగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని భరోసా ఇచ్చారు. బుధవారం కల్లూరు పట్టణంలోని - మిగతా2లో

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు

తెలంగాణ వేదిక కావడం

గర్వకారణం



ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 లోగో, మస్కట్, బ్రోచర్ లను ఆవిష్కరించిన రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరి

డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను దేశ క్రీడా రాజధానిగా తీర్చిదిద్దడమే లక్ష్యం

గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కృషి

ఖేలో ఇండియా నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక ఏర్పాట్లు

మధిర ప్రజా జ్యోతి

మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ లో బుధవారం రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ తో కలిసి, తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 11 నుంచి 22 వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026కు సంబంధించిన లోగో, మస్కట్, బ్రోచర్ లను - మిగతా4లో

ప్రజలు మనసెరిగిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

వికేఆర్ ఫంక్షన్ హాల్‌లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి కల్లూరు మండలం, మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ల లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గత పాలకుల హయాంలో రూ.8.21 లక్షల కోట్ల అప్పుల భారంతో ఉన్నప్పటికీ పేదల సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా వెనక్కి తగ్గడం లేదన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ పూర్తి చేశామని, సన్నవడ్లు సాగు చేసిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తూ వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 72 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించామని, మరో 14 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేశామని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ నియామకాలు చేపడతామని వెల్లడించారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అర్హులకు కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు.

మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత.. స్వయం ఉపాధికి ప్రోత్సాహం

రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు. గత 33 నెలల్లో మహిళా సంఘాలకు రూ.73 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగానే కాకుండా ఆర్థికంగా ఎదిగే పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు బస్సులు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు, సోలార్ విద్యుత్ ప్లాంట్ల నిర్వహణ వంటి రంగాల్లో స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం పెద్దఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. తొలి విడతలో 4.50 లక్షల ఇళ్లు మంజూరు చేయగా, రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని, ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం సుమారు రూ.40 వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. ఒక్కో లబ్ధిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సాయం నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 2.21 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని వెల్లడించారు. నవంబర్ నెలాఖరులోగా చివరి విడత బిల్లులు విడుదల చేస్తామని తెలిపారు. అర్హతే ప్రామాణికంగా ఇళ్ల మంజూరు ఉంటుందని, రాజకీయాలు, కులమతాల ఆధారంగా ఎలాంటి వివక్ష ఉండదని స్పష్టం చేశారు. మూడో, నాలుగో విడతల్లోనూ అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

పేదలకు అండగా నూతన పెన్షన్లు

గతంలో భర్తను కోల్పోయి పదేళ్లు, పన్నెండేళ్లు గడిచినా వితంతు పెన్షన్లు అందని పరిస్థితులు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. అటువంటి అర్హులైన పేదలకు చేయూతనందించాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల నూతన పెన్షన్లు మంజూరు చేయించామని తెలిపారు. ప్రతిపక్ష నాయకులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనూ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. కల్లూరు మండలం, మున్సిపాలిటీ పరిధిలో పాత, కొత్త పెన్షన్లు కలిపి మొత్తం 1,249 మందికి ప్రతినెలా సుమారు రూ.2.18 కోట్ల పెన్షన్





అందించనున్నట్లు వివరించారు. ప్రస్తుతం పెన్షన్ మంజూరు కాని అర్హులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా పెన్షన్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.

కల్లూరు అభివృద్ధికి రూ.15 కోట్లు

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమం, విద్య, వైద్యం, రైతాంగం, నిరుద్యోగ యువత అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందని, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచిందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదల వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు అల్పాహార పథకంతో పాటు పాలు, రాగిజావ పంపిణీ చేస్తున్నామని, మధ్యాహ్న భోజన నాణ్యతను మెరుగుపరిచామని వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మహిళా సంఘాల సభ్యులకు అక్షరాస్యత కల్పించే కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలో ఆరు వేల మందికి విద్య అందిస్తున్నామని పేర్కొన్నారు. కల్లూరు మండలంలో రెండు విడతల్లో మొత్తం 1,040 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడతల్లో ఇళ్లు అందుతాయని తెలిపారు. లబ్ధిదారులకు ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా బ్యాంకు ఖాతాల్లో ఆర్థిక సాయం జమ చేస్తున్నామని చెప్పారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్ వంటి పథకాలతో ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. కల్లూరు పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం రూ.15 కోట్ల నిధులు మంజూరు చేశామని, పట్టణంలోని అన్ని వార్డుల్లో అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు.

ప్రజా దర్బార్ దరఖాస్తులకు పరిష్కారం

అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి పొంగులేటి నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమాల్లో ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ సమస్యలు, నూతన పెన్షన్లకు సంబంధించి అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి మంత్రి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో దశలవారీగా భూముల రీ సర్వే చేపడుతున్నామని వివరించారు. అర్హులైన పేదలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి, మంత్రివర్గ ఆమోదంతో నూతన పెన్షన్లు మంజూరు చేయించడంపై మంత్రి కృషిని అభినందించారు.

లబ్ధిదారుల హర్షం

నూతనంగా చేయూత పెన్షన్లు పొందిన లబ్ధిదారులు మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, పెన్షన్లు వంటి సంక్షేమ పథకాలు అందుతుండటంతో తమ కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. తమకు పెన్షన్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, నూతన పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట





విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యంగా ఆర్వో ప్లాంట్ ఏర్పాటు

విద్యా క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యత

కల్లూరు ప్రభుత్వ పాఠశాలలో రూ.2 లక్షలతో ఏర్పాటు చేసిన ప్లాంట్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

కల్లూరు, నవంబర్ 18 : ప్రజా జ్యోతి విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు వారికి నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా కల్లూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్‌ను బుధవారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించాలనే సంకల్పంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలోనూ ఇదే ట్రస్ట్ ద్వారా పాఠశాల విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు నిధులు కేటాయించినట్లు గుర్తుచేశారు. విద్య, వైద్య రంగాలతో పాటు క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, పేద కుటుంబాల విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తోందని వివరించారు. యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో రూ. 25 కోట్లతో టాటా సంస్థ భాగస్వామ్యంతో ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టడంతో పాటు గురుకుల విద్యార్థుల మెస్ ఛార్జీలను 40 శాతం, సౌందర్య పరిరక్షణ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గతంలోనూ పాఠశాల క్రీడా మైదానంలో ఎంపీ నిధులతో క్రీడా పరికరాలు, ఇతర సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం, ట్రస్ట్ సహకారంతో మరిన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యా, క్రీడా రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి,



కౌన్సిలర్ లు దాసరి సుధారాణి, ఉబ్బన రాంబాబు, గుండ్ల పుల్లారావు, యాస నాగమణి శ్రీకాంత్, మాజీ ఏఎంసి చైర్మన్లు నీరజ ప్రభాకర్ చౌదరి, దోమతోటి ఆనందబాబు, కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు, వేము దినాకర్, మేకల రవి, రాజబోయిన శీను, ధారావత్ రవికుమార్, చందు నాయక్, బొడ్డు తిరుపతిరావు, వివిధ శాఖల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేదల అభివృద్ధి,సంక్షేమాలు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం... సర్పంచ్ రేవతి

సత్తుపల్లి నవంబర్18(ప్రజా జ్యోతి) సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, గంగారం అభివృద్ధి విధేయుడు దాసరి మధుమోహన్ రెడ్డి సహాయ సహకారాలతో గత 10 సంవత్సరాల మన గ్రామంలో 63 మందికి వితంతు , వికలాంగు , ఒంటరి మహిళ , నేత , గీత కార్మికుల పింఛన్లు మంజూరు చేయించారు.ఈ ప్రజా పాలన ఫంక్షన్ వేడుకకు గ్రామ సర్పంచ్ కాకర్ల రేవతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించేందుకు కట్టుబడి పని చేస్తుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కావేటి అప్పారావు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఎన్నికల సమయంలో మన నాయకుడు దాసరి మధుమోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి , ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా నేను ప్రయత్నిస్తాను అన్నమాట ప్రకారం మన గ్రామంలో నిరుపేదలు , వితంతువులు , ఒంటరి మహిళలు , దివ్యాంగులు, కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న అర్హులకు చేయూత పింఛన్లు మంజూరు చేయించారు.ఈ పింఛన్లు పేదవారికి ఎంతో అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు



మన గ్రామంలో ఒకేసారి 63 పింఛన్లు వచ్చినందుకు గ్రామ ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.గ్రామ అభివృద్ధి ప్రదాత

దాసరి మధుమోహన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. నిరుపేదల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నిదర్శనమని సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రవి, ఉప సర్పంచ్ బెజవాడ రాధ, వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు తెలంగాణ వేదిక కావడం గర్వకారణం

-మొదటిపేజీ తరువాయి

ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, ప్రతిష్ఠాత్మకమైన ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వడం రాష్ట్రానికి దక్కిన గొప్ప గౌరవమని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో క్రీడా మౌళిక సదుపాయాలను అభివృద్ధి చేయడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.డిసెంబర్ 11 నుంచి 22 వరకు జరిగే ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.క్రీడలు కేవలం పతకాల సాధనకే పరిమితం కావని,



యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు దోహదపడతాయని మంత్రి పేర్కొన్నారు.తెలంగాణ యువత చదువులతోపాటు క్రీడల్లోనూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు.క్రీడల్లో తెలంగాణ సత్తా చాటుదాం.. ఖేలో ఇండియాను విజయవంతం చేద్దాం! అని మంత్రి అన్నారు.ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 విజయవంతానికి క్రీడాకారులు, క్రీడాభిమానులు, యువత, ప్రజలందరూ భాగస్వాములు కావాలని మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల అధికారి తుంబూరు సునీల్ కుమార్, ఇంచార్జ్ డీఆర్డీవో శిరీష, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.పురందర, జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం, మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సాధినేని సుజాత, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మత్కెపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, మధిర మున్సిపల్ కమిషనర్ సామ్యూల్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

చైర్మన్ ఎండి ఖాదర్ బాబా ప్రత్యేక చొరవతో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా వ్యాస రచన పోటీలు 150 మంది విద్యార్థుల ఉత్సాహభరిత భాగస్వామ్యం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం (డీసీల్), ఖమ్మంలో పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 150 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ రచనా ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా మాట్లాడుతూ, విద్యార్థులలో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించడం, సృజనాత్మక ఆలోచనా విధానాన్ని ప్రోత్సహించడం, భాషా పరిజ్ఞానాన్ని, రచనా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతో పాటు పుస్తక పఠనానికి కూడా సమయం కేటాయించాలని,గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యాస రచన పోటీలు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీయడానికి చక్కని వేదికగా



నిలుస్తాయని, చిన్న వయస్సు నుంచే చదవడం, రాయడం అలవాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని చైర్మన్ పేర్కొన్నారు.విద్యార్థుల నుంచి లభించిన విశేష స్పందన పట్ల చైర్మన్ సంతోషం వ్యక్తం చేస్తూ, జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధితో పాటు విద్యార్థులు, యువతలో విజ్ఞానాభివృద్ధికి జిల్లా గ్రంథాలయ



సంస్థ తరఫున మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. పద్మజ, గ్రేడ్-× గ్రంథపాలకులు సి. మాల్సూర్, గ్రేడ్-××× గ్రంథపాలకులు బాబు, వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ పి. సంతోష్, ఇతర గ్రంథాలయ సిబ్బంది, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు.మంజూరైన పింఛన్లకు సంబంధించి ఈ నెల 19న నవంబర్ నెలకు సంబంధించిన నగదును నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. అర్హత ఉండి పింఛన్ మంజూరు కాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు.అర్హులైన వారు సంబంధిత మున్సిపల్ కార్యాలయం లేదా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ల ద్వారా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందించడంతోపాటు, నిరంతరం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడం, వాటిని విచారించి అర్హత ఉన్నవారికి మంజూరు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని అన్నారు.ఖమ్మం జిల్లాలో అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలని ఆకాంక్షించారు. పింఛన్ పొందుతున్న లబ్ధిదారుడు మరణిస్తే, కుటుంబంలో అర్హులైన భార్య లేదా భర్తకు ఎలాంటి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేకుండా వెంటనే



పింఛన్ మంజూరు చేసే విధానం తమ ప్రభుత్వంలో అమలులో ఉందని తెలిపారు.ఇప్పటికే చేయూత పింఛన్లు మంజూరైన లబ్ధిదారులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.అదే విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజాదరణ పొందుతున్న ప్రభుత్వంపై బీ ఆర్ ఎస్ నాయకులు బురదజల్లటం వారి అవివేక రాజకీయానికి,దిగజారుడు రాజకీయానికి మండిపడ్డ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా
విజయవంతంగా పూర్తి చేయాలి.

నేటి నుంచి పంచాయతీల వారీగా ప్రత్యేక కౌంటర్ లు ఏర్పాటు.
తొలి రోజు నాలుగు పంచాయతీలలో కార్యక్రమం ప్రారంభం.



నేలకొండపల్లి, నవంబర్ 18 ప్రజా జ్యోతి : ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పధకం ను విజయవంతంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, తహశీల్దార్ పి.రాంప్రసాద్ లు సూచించారు. మండలం పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్పంచ్లు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు...ప్రతీ కుటుంబం కు ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా ను ప్రభుత్వం చేయించనున్నట్లు తెలిపారు. మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో మొత్తం18.708 కుటుంబాలకు పధకం ను వర్తించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు భీమా 'అందించనున్నట్లు తెలిపారు. ప్రతీ పంచాయతీలో భీమా నమోదు కోసం గురువారం నుంచి ప్రత్యేక కౌంటర్ల ను ఏర్పాటు చేయనున్నట్లు "తెలిపారు. ప్రతీ 50 ఇళ్ల కు ఒక కౌంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వయస్సు కలిగిన వారు అర్హత ఉన్నట్లు వారు తెలిపారు. ప్రత్యేక కౌంటర్ల వద్ద కుటుంబ యాజమాని లేదా... కుటుంబంలో వారికి ఇష్టం వచ్చిన వారి పేరు మీద భీమా చేయించుకునే అవకాశం కల్పించారని పేర్కొన్నారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు దరఖాస్తు తో కౌంటర్ వద్దకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమం కు స్థానికులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. మండలం లోని అన్ని కుటుంబాలు ఈ అవకాశం ను వినియోగించుకోవాలని సూచించారు. మండలం ను నాలుగు బృందాలుగా విభజించినట్లు తెలిపారు. ప్రతీ టీమ్ కు 8 పంచాయతీలు అప్పగించినట్లు తెలిపారు. ఈనెల 19 నుంచి డిసెంబర్ 19 వరకు కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలి రోజు కొంగర, రాజారాంపేట, ఆజయ తండా, సదాశివాపురం పంచాయతీలలో కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు తో పాటు వివిధ శాఖల అధికారులు, పంచాయతీ సర్పంచ్లు, కార్యదర్శి లు పాల్గొన్నారు.

మూడేళ్లయినా హామీల ఊసేది?
కాంగ్రెస్ తీరుపై లింగాల కమల్ రాజు మండిపాటు



చింతకాని, నవంబర్ 18 :(ప్రజా జ్యోతి) ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు విమర్శించారు. చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని వంకాయలపాటి లచ్చయ్య నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఆరు గ్యారంటీలు, 13 డిక్లరేషన్లు, 400 హామీలను పక్కన పెట్టిందని ఆరోపించారు. పేరుకు ఇందిరమ్మ రాజ్యం అని చెబుతూ క్షేత్రస్థాయిలో ప్రజల ఆశలపై నీళ్లు చల్లారని, ప్రభుత్వ వైఖరిపై నేడు గ్రామ సర్పంచులు, సామాన్య ప్రజలు సైతం తీవ్ర అసంతృప్తితో విమర్శలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నూతన పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీలో ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలచే ఎన్నుకోబడిన గ్రామ సర్పంచులకు కనీస సమాచారం ఇవ్వకుండా, పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయకుండా అర్ధరాత్రి వేళ కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా పత్రాలు పంపిణీ చేయడం సరికాదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలే సొంతంగా అందిస్తున్నట్లు ప్రచారం చేసుకోవడం తగదని హితవు పలికారు.ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలోనూ రాజకీయ పక్షపాతం చూపుతున్నారని, గుడిసెల్లో నివసించే నిరుపేదలకు అన్యాయం చేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలకే ప్రాధాన్యత ఇస్తున్నారని కమల్ రాజు మండిపడ్డారు. పార్టీలు, జెండాలతో సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పింఛన్ను రూ.4 వేలకు పెంచుతామని, రైతులు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15 వేల రైతుబంధు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేల ఆర్థిక సాయం, మహిళలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళితబంధు వంటి పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులైన కుటుంబాలకు అందించామని గుర్తుచేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం గత పాలకులపై విమర్శలు మానుకుని, పారదర్శకంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కొమ్ము ప్రభు, చాపలమడుగు వీరబాబు, షేక్ రహమతుల్లా, ఉప సర్పంచ్ ప్రసాద్, మండల బీఆర్ఎస్ నాయకులు మంకెన రమేష్, వంకాయలపాటి లచ్చయ్య, గడ్డం శ్రీను, పొనుగోటి రత్నాకర్, బండి రామారావు,షేక్ మదార్, కోపూరి నవీన్, నాదెండ్ల వెంకటేష్, షేక్ మీరా సాహెబ్, తుమ్మలపల్లి శ్రీనివాసరావు, షేక్ జావిద్, కాలింగ డేవిడ్, తునికిపాటి పూర్ణచంద్రరావు, పరిటాల రామ్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు వ్యక్తులు అరెస్ట్

విక్రయిస్తున్న గంజాయి విలువ సుమారు 54 వేల రూపాయలు



చింతకాని నవంబర్ 18ప్రజాజ్యోతి : గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు వ్యక్తులు అరెస్ట్ --1. కెజి 65 గ్రాముల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్ఫోన్లు స్వాధీనం. చింతకాని పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ విక్రయాలు, వినియోగంపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో తేదీ బుధువారం రాత్రి చింతకాని మండలం తుమ్మలమ్మ చెరువు కట్ట వద్ద ఎస్ఐ జి. నరేష్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా కనిపించిన ఐదుగురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించగా,వారి వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించారు.వారి వద్ద నుండి మొత్తం 1 కేజీ 65 గ్రాముల ఎండు గంజాయిని, సుమారు రూ.53,250/- విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నేరానికి ఉపయోగించిన నాలుగు సెల్ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో కొమ్ము ప్రణయ్, పెశెట్టి శ్రీశాంత్, మహ్మద్ అబ్దుల్ ఆదిల్, షేక్ అక్మల్, పెనుగొండ సాయిలను అదుపులోకి తీసుకున్నారు. వీరికి గంజాయి సరఫరా చేస్తున్న టీన్ను ఏ వినయ్, షఫీ, జావేద్, ఖాజా మరియు శ్రీకాంత్, ప్రకాష్ నగర్ సాయి అను వ్యక్తుల వివరాలపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. గంజాయి వంటి మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చింతకాని ఎస్ఐ జి. నరేష్ తెలిపినారు

ఆక్వాన్ తుఫాను హెచ్చరిక మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదు

జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఆక్వాన్ తుఫానుగా మారి, రాబోయే రెండు మూడు రోజులలో అతివేగవంతమైన ఈదురుగాలులతో ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలంగాణ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని జిల్లా మత్స్య శాఖ అధికారి ఏ. మల్లేశం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,జిల్లాలోని సమస్త మత్స్యకారులు, రాబోయే రెండు మూడు రోజులలో భారీ వర్షాల కారణంగా నదులు, వాగులు,వంకలలో వరద ఉధృతి పెరగడంతో పాటు రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు పొంగిపొర్లే ప్రమాదం ఉందనీ, ?ఇటువంటి విపత్కర,ప్రాణాపాయ పరిస్థితులలో చేపల వేటకు వెళ్లడం వల్ల ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉన్నందున, ఖమ్మం జిల్లాలోని మత్స్యకారులెవరూ రిజర్వాయర్లు, చెరువులు,వాగులలో చేపల వేటకు వెళ్లరాదని జిల్లా మత్స్య శాఖ అధికారి హెచ్చరించారు. మత్స్యకారులందరూ అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలను పాటించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నేడు ఖమ్మంలోని హవేలీ రెస్టారెంట్ ఎదురుగా ఉన్న టీటీడీసీ కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లో పనిచేసేందుకు ఆసక్తి గల అభ్యర్థుల కోసం ఈ నియామకాలు చేపడుతున్నట్లు అన్నారు.?ఈ జాబ్ మేళాలో హైదరాబాద్‌కు చెందిన రోషన్ టెక్నాలజీ కంపెనీలో ప్రొడక్షన్ అసోసియేట్, అసెంబ్లీ ఆపరేటర్, మెషిన్ ఆపరేటర్, వేర్‌హౌస్ అసోసియేట్,టెక్నీషియన్ (విద్యార్హత ఆధారంగా) విభాగాలలో మొత్తం 20 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఈ పోస్టులకు ఐటీఐ (అన్ని ట్రేడ్లు), ఏదైనా డిగ్రీ, డిప్లొమా, బీటెక్/బీఈ ఉత్తీర్ణులైన ఫ్రెషర్స్, అనుభవం ఉన్న అభ్యర్థులు అర్హులని,వీరికి రూ. 15 వేల వరకు వేతనం ఉంటుందని తెలిపారు. ?అలాగే హైదరాబాద్‌లోని ఎలక్ట్రో సర్క్యూట్ సిస్టమ్ (జుజూ) ఇండస్ట్రీలో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ విభాగంలో 20 ఖాళీలు ఉన్నాయని, ఇందుకు ఐటీఐ (ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, వెల్డర్) పూర్తి చేసిన వారు అర్హులని తెలిపారు. ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారికి రూ. 15 వేల వేతనంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం, అదనంగా రూ. 6 వేల టీఏ అండ్ డీఏ ఇవ్వబడుతుందని,అయితే ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు తప్పనిసరిగా ద్విచక్ర వాహనం (టూ వీలర్) ఉండాలని స్పష్టం చేశారు.మొత్తం 40 ఉద్యోగ ఖాళీలకు 18 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతీ యువకులు అర్హులని, ఎంపికైన వారికి రూ. 12 వేల నుండి రూ. 17 వేల వరకు వేతనాలు లభిస్తాయని అన్నారు.అర్హత,ఆసక్తి గల ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ యువకులు తమ విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో ఈ నెల 20వ తేదీ ఉదయం 10:00 గంటలకు హవేలీ రెస్టారెంట్ ఎదురుగా ఉన్న టీటీడీసీ, ఖమ్మం నందు జరిగే జాబ్ మేళాకు నేరుగా హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యుత్ షాక్ తో వరి గడ్డి దగ్ధం ఫైరింజన్ రాలేదని బాధిత రైతు అగ్రహం





నేలకొండపల్లి, నవంబర్ 18 ప్రజా జ్యోతి: ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి వరి గడ్డి దగ్ధమైంది. ఫైరింజన్ రాలేదని బాధిత రైతు మండిపడ్డారు. బాధితుడు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని మంద్రాజుపల్లి గ్రామానికి చెందిన రైతు గుండు కృష్ణయ్య అనే రైతు బుధవారం ట్రాక్టర్ ద్వారా పొలం నుంచి ఇంటికి గడ్డి తీసుకెళ్తున్నాడు. ట్రాక్టర్ కు విద్యుత్ తీగలు తగిలి మంటలు వ్యాపించాయి. డ్రైవర్ సమయ స్ఫూర్తి ట్రాక్టర్ ట్రక్కు ను గడ్డి తో సహా ఇంజన్ ను విడదీసి దూరంగా వెళ్లారు. దీంతో దాదాపు రూ.70 వేల విలువైన గడ్డి మరియు ట్రాక్టర్ ట్రక్కు మంటలలో పూర్తిగా కాలిపోయాయి. కాగా ఫైరింజన్ కు సమాచారం ఇచ్చినప్పటికీ దాదాపు గంటకు పైగా ఎదురుచూసిన రాలేదని బాధిత రైతు మండిపడ్డాడు. పక్కనే వరి పొలాలు, చెరుకు తోటలు, విద్యుత్ తీగలు, మోటార్లు ఉన్నందున్న మంటలను నియంత్రించేందుకు ఫైరింజన్ కోసం ఎదరుచూశారు. రాకపోవటంతో పరిసర రైతులు మంటలు వ్యాపించకుండా, చుట్టూ నీళ్ల ను పోసి మంటలను అదుపు చేశారు. దీంతో బాధిత రైతు మండిపడ్డాడు. అగ్నిమాపక శాఖ ఉందా లేదా... సమయం కు రానీ శాఖ కార్యాయలయం అవసరం లేదు.. తాళాలు వేసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫైరింజన్ నిర్లక్ష్యం పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు.

యూటర్న్ తీసుకుంటుండుగా ప్రమాదం...!

డివైండర్ ను ఢీకొట్టటంతో పగిలిన డివైండర్.

స్వల్ప గాయాలతో బయటపడ్డ వైనం.



నేలకొండపల్లి, నవంబర్ 18 ప్రజా జ్యోతి: మూలమలుపు వద్ద యూటర్న్ తీసుకుంటున్న సమయంలో ఆటోకు ఫైరింజన్ తగిలిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికులు తె లిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ సెంటర్ లో మూలమలుపు వద్ద బుధవారం ప్రమాదం జరిగింది. మూలమలుపు వద్ద యూ టర్న్ తీసుకుంటున్న సమయంలో నేలకొండపల్లి కి చెందిన అగ్నిమాపక శాఖ కు చెందిన వాహనం పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న యూటర్న్ తీసుకుంటుండుగా.. అదే సమయంలో ట్రాలీ ఆటో కూడ అదే చోట యూటర్న్ తీసుకుంటుంది. మూలమలుపు కావటం తో పాటు ఇరుకుగా ఉండటం, వాహనాల రద్దీ ఉండటంతో ప్రమాదం జరిగింది. ఫైరింజన్ వెళ్లి ఆటో కు తగలటంతో ఆటో డివైండర్ ను ఢీకొట్టింది. డివైండర్ పగిలిపోయింది. ఆటో డ్రైవర్ కు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. కోదాడ-ఖమ్మం రహదారి లో రద్దీగా ఉండే ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్స్ లేకపోవటంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టాలని, పలువురు కోరుతున్నారు.

రిగ్వేదం పాఠశాలలో ఉపాధ్యాయ కావలెను

ఖుగ్వేదం స్కూల్ కరస్పాండెంట్,వ్యవస్థాపకులు డా.ఆకుల లక్ష్మి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం నగరంలోని ప్రసిద్ధ రిగ్వేదం పాఠశాల తమ విద్యా సంస్థలో బోధనను మరింత మెరుగుపరిచేందుకు అర్హులైన ఉత్సాహవంతులైన ఉపాధ్యా యుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు పాఠశాల యాజమాన్యం ఒక ప్రకటన విడుదల చేసింది.పాఠశాలలో ఖాళీగా ఉన్న సోషల్ స్టడీస్, ఇంగ్లీష్ ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

అర్హతల వివరాలు: సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు: సబ్జెక్టుపై బలమైన పరిజ్ఞానంతో పాటు బి .ఎ .,ఎం .ఎ ., బి . ఇడి పూర్తి చేసి, చరిత్ర, భౌగోళిక శాస్త్రంపై మక్కువ ఉంటే అర్హులు. ఇంగ్లీష్ ఉపాధ్యాయులు: ఇంగ్లీషు భాషలో అద్భుతమైన ప్రావీణ్యం కలిగి, బి .ఎ, .ఎం .ఎ . (ఇంగ్లీష్), బి .ఇ డి . తో పాటు సృజనాత్మక బోధనా పద్ధతులు తెలిసిన దరఖాస్తారులు దరఖాస్తు చేసుకోవచ్చు.ఎంపికైన అభ్యర్థులకు ఆకర్షణీయమైన వేతనంతో పాటు, చక్కటి సహకార వాతావరణం,వృత్తిపరమైన అభివృద్ధికి మంచి అవకాశాలు కల్పిస్తామని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

సంప్రదించవలసిన వివరాలు: ఆసక్తి గల అభ్యర్థులు తమ వివరాలను లేదా దరఖాస్తులను careers@rigvedamschool.com ఇమెయిల్ ద్వారా పంపవచ్చు లేదా +91 9849172406 నంబర్‌ను సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ ఎస్.కె. నసీమా,కరస్పాండెంట్,వ్యవస్థాపకులు డా. లక్ష్మి ఆకుల తెలిపారు.

గ్రూప్ -2, గ్రూప్ -3 పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న మైనారిటీస్ అభ్యర్థులకు హైదరాబాద్ కేంద్రముగా ఉచిత బేసిక్ ఫౌండేషన్ శిక్షణ

జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ చే రాష్ట్ర ప్రభుత్వ గ్రూప్ -2, గ్రూప్ -3 పోటీ పరీక్షల కొరకు సన్నద్ధమవుతున్న మైనారిటీ అభ్యర్థులకు హైదరాబాద్ కేంద్రముగా ఉచిత బేసిక్ ఫౌండేషన్ శిక్షణ అందించనుందని, ఇట్టి శిక్షణ కు డిగ్రీ పూర్తి చేసుకున్న, మైనారిటీ అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన మైనారిటీ (ముస్లిం,క్రైస్తవులు, సిక్కులు,బౌద్ధులు, జైనులు, పార్సీలు) అభ్యర్థులు తమ దరఖాస్తును ఈ నెల 26 వరకు తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, ఇందిరా ప్రియదర్శిని డిగ్రీ కాలేజీ భవన సముదాయములో ఎంఏఎం క్యాంపస్, ఇంటర్మీడియట్ బోర్డు వెనుక, శ్రీ బాలా? ఎన్ క్లేవ్, గోషా మహల్,నాంపల్లి, హైదరాబాద్ కార్యాలయములో సమర్పించాలని ఖమ్మం జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి తెలిపారు. ?ఇతర వివరాలకు కొరకు ఫోన్ నెం: 9704003002 సంప్రదించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సీపీఐ సానుభూతిపరురాలు జర్పుల బిక్షీ మృతి

భౌతికకాయానికి నివాళులర్పించిన సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు



నేలకొండపల్లి, నవంబర్ 18 ప్రజా జ్యోతి: మండలంలోని ముటాపురం గ్రామానికి చెందిన సీపీఐ సానుభూతిపరురాలు జర్పుల బిక్షీ (96) వృద్ధాప్య కారణాలతో బుధవారం మృతి చెందారు. ఆమె మృతి విషయం తెలుసుకున్న సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పార్టీ మండల నాయకులతో కలిసి ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, మండల కార్యవర్గ సభ్యులు బాగం నరసింహారావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చింతల రమేష్, పార్టీ నాయకులు నంబూరి శంకర్‌రావు, గుగులోతు కాంతమ్మ, తాళ్లూరి శ్రీమతి, చావా కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కొణిజర్ల పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి కొణిజర్ల పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించి స్టేషన్‌లోని రికార్డులు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఆదేశించారు.క్షేత్రస్థాయిలో శాంతిభద్రతల పరిరక్షణకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా సెక్టర్ ఆఫీసర్ల విధులు, బాధ్యతలపై ప్రత్యేకంగా దిశానిర్దేశం చేస్తూ,తమ పరిధిలోని ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ కలిగి ఉండాలని, సమస్యాత్మక అంశాలపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని ఆదేశించారు.

ఓట్ బచావో దేశ్ బచావో





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఓట్ బచావో దేశ్ బచావో భాగంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ల అధ్యక్షతన ఖమ్మం కార్పొరేషన్,రఘునాథపాలెం మండల బి ఎల్ ఏ (బూత్ లెవెల్ ఏజంట్ల) తో అత్యవసర సమావేశం ముఖ్య అతిథిలుగా ఏ ఐ సి సి కార్యదర్శి వేగి వెంకటేష్, టి పి సి సి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓట్ బచావో దేశ్ బచావో కార్యక్రమంపై లోక్ సభ పక్షనేత రాహుల్ గాంధీ ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కలిసి అలుపెరుగని పోరాటం చేస్తున్నారని,డిల్లీ రాంలీలా మైదానం లో ఓట్ బచావో దేశ్ బచావో ర్యాలీ ప్రపంచ దృష్టిని ఆకర్షించింది అని తెలంగాణలో ఓట్ బచావో దేశ్ బచావో కార్యక్రమంలో భాగంగా ఈనెల 26 వ తేదీన హైదరాబాద్ లో రాజ్యాంగ పరిరక్షణకు శ్రేణులు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి లు మాట్లాడుతూ టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం బీ ఎల్ ఏ (బూత్ లెవెల్ ఏజెంట్లు) ను ఓట్ రక్షకులుగా నియమించటం జరిగిందని అన్నారు.పలు పోరాటాల ఫలితంగా ఎలక్షన్ కమిషన్ మరొక అవకాశం కల్పించిందని అన్నారు.గతంలో ఆబ్సెంట్,చనిపోయిన, డబుల్ వోట్లు ఉన్నాయని తొలగించిన వారి కి మరల కొత్తగా ఎన్యూమరేషన్ ఫార్మ్ అందిస్తారని తద్వారా అర్హులైన అభ్యర్థులను గుర్తించి బీ ఎల్ వో ల ద్వారా ఎన్యూమరేషన్ ఫార్మ్ అందేలా చూడాల్సిన బాధ్యత బీ ఎల్ ఏ లదని, బీ ఎల్ ఏ లు అందరూ ఓట్ కాపాడే ఓట్ రక్షకులుగా సేవలు అందించాలని కోరారు.అదే విధంగా ఈ నెల 26 వ తేదీన రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ ను హైదరాబాద్ లో నిర్వహించి తలపెట్టారని ఈ ర్యాలీకి మన ఖమ్మం జిల్లా నుండి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమమును జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టి పి సి సి ప్రధాన కార్యదర్శి చక్కిలం రాజేశ్వరరావు,శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు,ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కమర్తపు మురళి ,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, మొక్క శేఖర్ గౌడ్,పుచ్చకాయల వీరభద్రం,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,ఆసిఫ్ అలీ, విప్లవ కుమార్,యశ్వంత్,నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ , మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు, బీ ఎల్ ఏ లు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఎల్నినో ప్రభావంతో వేసవిలో పెరగనున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా ముందస్తు చర్యలు

డీటీఆర్లు, పవర్ ట్రాన్స్ఫార్మర్లు,నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటు పనులు వేగవంతం

విద్యుత్ పంపిణీ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి రానున్న వేసవిలో ఎల్నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరిగి విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, పెరగనున్న విద్యుత్ లోడ్ డిమాండ్ కు అనుగుణంగా అవసరమైన మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసేందుకు అన్ని సత్వర చర్యలు చేపడుతున్నామని ఖమ్మం సర్కిల్ .సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాస చారీ పేర్కొన్నారు. వేసవిలో వినియోగదారులకు నాణ్యమైన,నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నామని వివరించారు. ఇందులో భాగంగా అధిక లోడ్ ఉన్న ప్రాంతాలను గుర్తించి ఇప్పటివరకు కొత్త డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు,429 చీ0 స్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంపు 1 చీశీ కొత్త పవర్ ట్రాన్స్ఫార్మర్లు, పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంపు 2 చీశీ'స్ నూతన సబ్ స్టేషన్లు 1 చీశీ ఏర్పాటు చేశామని, ఇంకనుక్షేత్ర స్థాయిలో ఏర్పాటు చేయవలసిన ట్రాన్స్ఫార్మర్లు ,అలాగే పవర్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.ముఖ్యంగా క్షేత్రస్థాయిలో డీటీఆర్లు, పీటీఆర్ల బిగింపు,ఏర్పాటు పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని,పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలు, పారిశ్రామిక ప్రాంతాల్లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు తీసుకోవాలని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వేసవి ప్రారంభానికి ముందే అవసరమైన అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.అలాగే అవసరమైన ప్రాంతాల్లో కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం, 33 కేవీ, 11 కేవీ విద్యుత్ లైన్ల సామర్థ్యం పెంపు వంటి పనులను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని పేర్కొన్నారు.వినియోగదారులకు ఎలాంటి విద్యుత్ సరఫరా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ అన్ని అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామని ఎస్ఈ పేర్కొన్నారు.

జీవో నెంబర్ 25న సవరించి తరగతికొక ఉపాధ్యాయుడిని నియమించాలి

టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు షేక్ రంజాన్

మధిర ప్రజా జ్యోతి జీవో నెంబర్ 25ను సవరించి 40 మంది పైన విద్యార్థులు ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాలకు తరగతికోక ఉపాధ్యాయుణ్ణి కేటాయించి ప్రభుత్వ విద్యారంగాన్ని నిలబెట్టాలని టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రకర కాల మేనేజ్మెంటుల రూపంలో రోజుకో కొత్త పేరుతో తెరపైకి వస్తున్న బడులకు బదులుగా ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం లక్ష్యంగా విద్యారంగ అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం సమగ్రమైన ఎడ్యుకేషన్ పాలసీ ప్రకటించి అమలుపరచాలన్నారు. ఆదిశగా ఇటీవల ముగిసిన టీఎస్ యుటిఎఫ్ జిల్లా మహాసభల్లో పలు తీర్మానాలను ఆమోదించ మన్నారు. బుధవారం స్థానిక ప్రాంతీయ కార్యాలయం, మధిర నందు మండల అధ్యక్షుడు బి నాగరాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలైన పర్యవేక్షణ అధికారుల నియామకానికై సర్వీస్ రూల్స్ రూపకల్పన, ఎంప్లాయిస్ హెల్త్ కార్డు పూర్తిస్థాయి అమలుకై సమగ్ర విధానం, పిఆర్సి సాధన, సిపిఎస్ రద్దు, పెండింగ్ డిఎల విడుదల, పెండింగ్ బిల్లుల జమ, ఎం జె పి గురుకులాల టైం



టేబుల్ మార్పులి తదితర సమస్యల సాధన దిశగా రాబోయే రోజుల్లో పోరాటాలకు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద రావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మహమ్మద్ రఫీ, మధిర మండల ప్రధాన కార్యదర్శి ఈ.వీరయ్య, మండల ఉపాధ్యక్షులు పటాన్ బాజిఖాన్, కోశాధికారి బి చెన్నయ్య, కార్యదర్శులు బొబ్బిళ్ళ పాటి రమేష్ బాబు, డి మహేంద్ర కుమార్, లంక నాగేశ్వరరావు, పోతినేని రాజేష్, నిమ్మగడ్డ గోపీచంద్, రెడ్డి గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

"ప్రజా జ్యోతి" కథనానికి స్పందన

బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నవజాత శిశు సంరక్షణపై అవగాహన

అవగాహన కల్పించిన వ్యాక్సిన్ జిల్లా మేనేజర్ సిహెచ్ రమణ

బోనకల్, నవంబర్ 18(ప్రజా జ్యోతి): "ప్రజాజ్యోతి" దినపత్రిక లో వ్యాక్సిన్ అనంతరం ఇద్దరు కవలలు అస్వస్థత అనే శీర్షిక మంగళవారం ప్రచురితమైన కథనానికి బుధవారం జిల్లా అధికారులు వెంటనే స్పందించారు. మండల పరిధిలో ఆళ్లపాడు గ్రామంలో ఈనెల 7వ తేదీన ఇద్దరు కవలలకు వ్యాక్సిన్ వేసిన అనంతరం అస్వస్థతకు గురై న సంఘటనపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి బుధవారం బోనకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నవజాత శిశు సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యాక్సిన్ జిల్లా మేనేజర్ సిహెచ్ రమణ హాజరయ్యారు. టీకా కార్యక్రమాన్ని పరిశీలించి వైద్య ఆరోగ్య సిబ్బందికి నవజాత శిశు



సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యంగా డెలివరీ అయిన వెంటనే శిశువుకి వెచ్చదనం కల్పించడం, ముర్రు పాలు పట్టించడం, పరిశుభ్రత పాటించడం, సరియైన సమయంలో టీకాలు ఇప్పించడం, ఆరు నెలల వరకు తప్పనిసరిగా తల్లిపాలు పట్టడం , ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు పోషకాహారాన్ని అందించడం, రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు ఇవ్వడం, సరైన సమయంలో తల్లులకు అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలలో అస్వస్థతను త్వరగా గుర్తించడం చికిత్స అందించడం రిఫరల్ చేయడం ఫాలో అప్ చేయడం ద్వారా శిశు మరణాలను తగ్గించవచ్చని కావున ఈ విషయంపై ఆరోగ్య సిబ్బంది ఈ సూచనలు పాటించాలని అన్నారు. ఆరోగ్యకరమైన శిశువు ఆనందం మైన భవిష్యత్తుకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వేముల స్రవంతి సూపర్వైజర్లు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి

18 Nov 2026 - Page 5

వ్యాక్సిన్ అనంతరం అస్వస్థకు గురైన ఇద్దరు కవలలు

బోనకల్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి): వ్యాక్సిన్ మీద అనంతరం అనుంటుంది అన్నారు. పరిధిలో ఇద్దరు చిన్నారులు అస్వస్థత నిద్రపోవడం మండలం పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో చోటుచేసుకుంది. తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన పేరి మస్తాన్ బాబు కు ఇద్దరు కవల పిల్లలు ఎప్పుడూ ఉండు 12 రోజులు ఆ ఇద్దరు పిల్లలకు ఆళ్లపాడు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఆ గ్రామ ఏఎన్ఎం వారిలో వద్ద ఇద్దరు చిన్నారులకు వ్యాక్సిన్ మీదనే అన్నారు. ఆ వ్యాక్సిన్ మీద మనుషి రోజు మా ఇద్దరు చిన్నారులు అస్వస్థతకు గురయ్యారని అన్నారు. ఆ వ్యాక్సిన్ మీద చిన్నారులు అస్వస్థతకు గురి కావడంతో ఖమ్మం అంబులెన్స్ లో ఇంటికి తీసుకెళ్లారు. గత పది రోజులు నుంచి ఇద్దరు చిన్నారులు ఖమ్మం అంబులెన్స్ లో ఇంటికి వ్యాక్సిన్ మీద రోజు సాధారణంగా ఇద్దరు చిన్నారులకు ఇద్దరు కవలలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇద్దరు చిన్నారులు ఒకేసారి ఇద్దరు చిన్నారులక

సత్తుపల్లి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి





సంజీవని హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి నవంబర్18(ప్రజా జ్యోతి) పట్టణంలో నూతనంగా నిర్మించిన సంజీవని హాస్పిటల్ డాక్టర్ నాథ్ విశాల్ రెడ్డి పిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ శ్రావ్య రెడ్డి జనరల్ మెడిసిన్ నిపుణురాలు దంపతులు ఏర్పాటు చేసుకున్న హాస్పిటల్ సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి ప్రజలకు తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన వైద్యం అందించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ రంగంలో విద్యా సేవలు అందిస్తున్న గవర్నమెంట్ ఉపాధ్యాయులు మద్ది రెడ్డి నర్సారెడ్డి ,శైల కుమారి దంపతుల కుమారుడు విశాల్ రెడ్డి, కోడలు శ్రావ్య రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న సంజీవని మల్టీ స్పెషాలిటీ వైద్యశాల మెరుగైన సేవలు పట్టణ ప్రజలకు అందించాలని సూచించారు.సత్తుపల్లి పట్టణం విద్య, వైద్య రంగంలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు పట్టణాల స్థాయిలో ఆధునికరించిన వైద్యశాలలో అధునాతన పరికరాలతో కార్పొరేట్ స్థాయి వైద్యం తక్కువ ఖర్చుతో అందించడానికి ముందుకు వచ్చిన నర్సారెడ్డి కుటుంబాన్ని అభినందించారు. ప్రభుత్వ వైద్యశాలలో కొంతకాలం ఉచిత వైద్య సేవలు అందించి , ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి చిన్నారులకు, పెద్దలకు వైద్య సేవలను విస్తరించడానికి సొంతగా నూతన వైద్యశాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ప్రశంసించి శుభాకాంక్షలు తెలిపారు. అవకాశాలు వదులుకొని, పట్టణాల్లో వైద్యవృత్తిని నిర్వహించకుండా, పుట్టిన ప్రాంత ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చి మంచి నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏఎంసీ చైర్మన్ చల్లగుండ్ల నరసింహారావు, మున్సిపల్ చైర్ పర్సన్ రిహాన కమల్ పాషా, మాజీ ఏఎంసి చైర్మన్ దోమ ఆనందబాబు,ఎం ఈ ఓ నక్క రాజేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్ మట్ట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్ ను ఆడిట్ చేసిన ఈఏంఆర్ఐ ఆడిటర్

ఆడిట్ చేసిన జిల్లా ఈఎంఆర్ఐ ఆడిటర్ కిషోర్

బోనకల్ నవంబర్ 18(ప్రజా జ్యోతి): బోనకల్ 108 అంబులెన్స్ ను ఈఎంఆర్ఐ ఆడిటర్ కిషోర్ బుధవారం బోనకల్ 108 వాహనం వద్దకు వచ్చి అన్ని రకాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అత్యవసర వైద్య సేవలందిస్తున్న ఈ వాహనంలో మందుల నిల్వలు, వాటి పరిమాణం సరిగ్గా ఉన్నాయో లేదో తనిఖీ చేశారు. ప్రతి మెడిసిన్ స్ట్రిప్, ఇంజెక్షన్ నాణ్యతను పరిశీలించి, ఎలాంటి లోపాలు లేవని నిర్ధారించారు. అంబులెన్స్‌లో ఉన్న అన్ని మందుల గడువు తేదీలను ఒకదాని తర్వాత ఒకటి జాగ్రత్తగా పరిశీలించారు. గడువు తీరిన మందులు ఏవీ లేవని నిర్ధారించి, రికార్డులలో పక్కాగా సంతకాలు చేశారు. ఇటీవల జరిగిన ఎమర్జెన్సీ కేసుల సమయంలో వాడిన మందుల వినియోగ వివరాలను లాగ్ బుక్‌లో సరిగ్గా నమోదు చేశారో లేదో చూశారు. కన్జంప్షన్ అప్‌డేషన్ ప్రక్రియ అంతా నిబంధనల ప్రకారమే సక్రమంగా నిర్వహించబడిందని సంతృప్తి వ్యక్తం చేశారు. అంబులెన్స్ ఇంధనానికి సంబంధించిన వివరాలు, డీజిల్ రికార్డులు, కిలోమీటర్ల మైలేజ్ లెక్కలను పరిశీలించారు. వాహనంలో అందుబాటులో ఉన్న ఆక్సిజన్ సిలిండర్లు, ప్రెజర్ గేజ్‌లు, సక్షన్ అపరేటస్ పనితీరును పరీక్షించారు. పేషెంట్లను మోసే స్ట్రెచర్, ఫస్ట్ ఎయిడ్ కిట్లు మరియు ఇతర ప్రాణాలను రక్షించే వైద్య పరికరాలను పరిశీలించారు. అత్యవసర సమయాల్లో వైద్య పరికరాలు అన్నీ అత్యుత్తమ స్థితిలో పనిచేసేలా అమర్చబడి ఉన్నాయని గుర్తించారు.వాహనం యొక్క మెకానికల్ కండిషన్, టైర్లు, బ్రేకులు మరియు లైట్ల పనితీరు కూడా సక్రమంగా ఉన్నట్లు పరిశీలించారు.

సిబ్బంది తమ రోజువారీ విధుల్లో రికార్డుల నిర్వహణను ఎంతో బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తున్నారని 108 సిబ్బంది ని ప్రశంసించారు. అన్ని రకాల తనిఖీలు ముగిసిన తర్వాత ఆడిట్ రిపోర్ట్‌ను విజయవంతంగా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయడం జరిగింది.

వైద్య సేవలందించే తరుణంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు తేలింది.రోగులకు మెరుగైన సేవలందించడంలో బోనకల్ 108 సిబ్బంది చూపుతున్న శ్రద్ధను ఈ ఆడిట్ ద్వారా మరోసారి నిరూపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించిన ఈ తనిఖీ ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా ముగిసింది. భవిష్యత్తులో కూడా ఇదే నాణ్యతను మరియు రికార్డుల నిర్వహణను కొనసాగించాలని ఆడిటర్ సిబ్బందికి సూచించారు. ఈ ఆడిట్ కార్యక్రమం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ అలేటి ప్రణయ్ పర్యవేక్షణలో, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కోట భాను సహన్, పైలట్ మిథున్ చక్రవర్తి సహకారంతో విజయవంతంగా ముగిసింది.



ముగిసిన ఎస్‌జీఎఫ్ అండర్-14 కబడ్డీ పోటీలు

విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత

మధిర ప్రజా జ్యోతి మధిర పట్టణంలోని టీవీఎం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఖమ్మం జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్.జి.ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి అండర్-14 బాలబాలికల కబడ్డీ పోటీలు బుధవారం ముగిశాయి.ముగింపు కార్యక్రమానికి మధిర ఎంఈవో సీహెచ్. శ్రీహరి అధ్యక్షత వహించగా, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడా స్ఫూర్తితో ఆడి రాష్ట్రస్థాయిలో జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లాలోని 21 మండలాల నుంచి 220 మంది బాలురు, 220 మంది బాలికలు మొత్తం 440 మంది క్రీడాకారులు, సుమారు 100 మంది పీఈటీలు ఈ పోటీల్లో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు.

విజేతలు ...

బాలుర విభాగంలో మధిర జట్టు ప్రథమ స్థానంలో నిలవగా, సత్తుపల్లి ద్వితీయ, ఖమ్మం నార్త్ తృతీయ, కొనిజర్ల నాలుగో



బహుమతి సాధించాయి. బాలికల విభాగంలోనూ మధిర జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, చింతకాని ద్వితీయ, సత్తుపల్లి తృతీయ, నేలకొండపల్లి నాలుగో స్థానంలో నిలిచాయి.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి వై. చిన్ని, మధిర ఎస్సై కిషోర్, 15వ వార్డు కౌన్సిలర్ నగరికంటి రాజేశ్వరి, శ్రీనిధి విద్యాసంస్థల అధినేత అంజన్ బాబు, మిరియాల వెంకటరమణ గుప్తా, టీవీఎం ఉన్నత పాఠశాల హెచ్ఎం సత్యజిత్, క్రీడా నిర్వాహకులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రాధాన్యత.. సంక్షేమ పథకాలన్నీ పేదల గడపకు చేరాలి : మంత్రి వాకిటి శ్రీహరి

మధిర ప్రజా జ్యోతి



రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్‌లో నూతనంగా మంజూరైన దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువుల పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను మహిళల పేరుతో మంజూరు చేయడం ద్వారా వారికి ఆర్థిక భద్రత కల్పిస్తున్నామన్నారు. మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకుల ద్వారా రూ.20 లక్షల వరకు రుణాలు అందించే అవకాశం కల్పిస్తున్నామని, సంఘ సభ్యురాలు మరణిస్తే రూ.2 లక్షల బీమా సౌకర్యం కూడా అందిస్తున్నామని వివరించారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా మహిళలకు నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో కొత్త రేషన్ కార్డులు, పింఛన్ల మంజూరులో జాప్యం జరిగిందని, తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటోందని అన్నారు. రాష్ట్రంలో పండించిన సన్నబియ్యాన్ని ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అందిస్తున్నామని, ప్రతి కుటుంబానికి ఆరు కిలోల చొప్పున బియ్యం సరఫరా చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ విధానమని మంత్రి స్పష్టం చేశారు. మహిళల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం మరింత ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అధికారులు,ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు,లబ్ధి దారులు పాల్గొన్నారు.

జలగం నగర్‌లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ...

మంత్రి పొంగులేటి, తుంబూరు దయాకర్ రెడ్డికి లబ్ధిదారు కుటుంబం కృతజ్ఞతలు...





ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు జలగం నగర్‌లో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారురాలు వేదముల సామంజ ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు ఇంటి నిర్మాణానికి సహకారం అందించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో సొంతింటి కల నెరవేరుతుండటం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ బోయిన కుమారి సంగయ్య, మునగాల నాగయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు బోయిన సాయి తదితరులు పాల్గొన్నారు.

చెట్లను నరుకుతుండగా వ్యక్తికి గాయాలు



బోనకల్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని రావినూతల గ్రామ సమీపంలో బుధవారం మధ్యాహ్నం చెట్టును నరుకుతుండగా జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాలలోకి వెళితే.. మండలంలోని మోటమర్రి గ్రామానికి చెందిన కుమ్మెర నరసింహారావు కూలీ పనుల నిమిత్తం రావినూతల వద్ద చెట్లు నరికే పనికి వెళ్లాడు. అక్కడ చెట్లను కటింగ్ చేసే ఆపరేటర్ యంత్రంతో చెట్టును కోస్తుండగా, నరసింహారావుకు సహాయంగా చెట్టును పట్టుకున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు వేగంగా తిరుగుతున్న ట్రీ కట్టర్ మెషీన్ నరసింహారావు ఎడమ చేతికి బలంగా తగిలింది. దీంతో అతని చేతికి బలమైన గాయమై తీవ్ర రక్తస్రావం జరిగింది. గమనించిన తోటి కార్మికులు, స్థానికులు వెంటనే అప్రమత్తమై 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న బోనకల్ 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ కోట భానుసహాన్, పైలట్ ఎం. మిథున్ చక్రవర్తి హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన నరసింహారావుకు అక్కడికక్కడే ప్రాథమిక చికిత్స అందించి రక్తస్రావాన్ని అరికట్టారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం బాధితుడిని ఖమ్మం ప్రభుత్వ ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు.

ప్రజల ఆరోగ్యమే ప్రథమ లక్ష్యం.. తాగునీటి శుభ్రతపై సర్పంచ్ ప్రత్యేక దృష్టి!

నీటి ట్యాంక్ మెట్లకు మరమ్మతులు.. కొవ్వూరు పద్మ సత్తిరెడ్డి చొరవ





తిరుమలాయపాలెం,ప్రజా జ్యోతి నవంబర్ 18: గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా హస్నాబాద్ గ్రామ సర్పంచ్ కొవ్వూరు పద్మ సత్తిరెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. గ్రామంలోని నీళ్ల ట్యాంక్ నిర్వహణపై దృష్టి సారించి, దానికి సంబంధించిన మెట్లకు మరమ్మతులు చేయించారు. తాగునీటి నిల్వ ట్యాంక్ పరిశుభ్రత ప్రజారోగ్యంతో ముడిపడి ఉన్నందున వాటి నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచ్ భావిస్తున్నారు. నీటి ట్యాంక్ ఎప్పటికప్పుడు శుభ్రపరచడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందేలా చూడటంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. గ్రామంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రధాన ధ్యేయంగా సర్పంచ్ చేస్తున్న కృషిపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పేద విద్యార్థినుల పాలిట ఆపన్నహస్తం రమా జ్యోతి

గురుకుల బాలికల భవిష్యత్తుకు భరోసా కల్పించిన బిలీప్ హాస్పిటల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్

అనంతనగర్ గురుకులంలో 350 మంది విద్యార్థినులకు ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రతిభావంతులు, అనాథ విద్యార్థినులకు రూ.25 వేల ఆర్థిక సాయం.. పాఠశాలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు హామీ









ఖమ్మం అర్బన్:(ప్రజా జ్యోతి) నవంబర్:18: పేదరికం ప్రతిభకు అడ్డుకాకూడదు.. ఆర్థిక ఇబ్బందులు విద్యార్థినుల ఆరోగ్యానికి, విద్యాభివృద్ధికి అవరోధం కాకూడదనే గొప్ప మానవీయ సంకల్పంతో బిలీప్ హాస్పిటల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రమా జ్యోతి తన సేవా హృదయాన్ని చాటుకున్నారు. చదువుకోవాలనే తపన ఉన్న పేద బాలికలకు ఆరోగ్య భరోసా కల్పిస్తూ, ప్రతిభావంతులైన విద్యార్థినులను ప్రోత్సహిస్తూ, తల్లిదండ్రుల ఆదరణకు దూరమైన చిన్నారులకు ఆర్థిక చేయూతనిస్తూ వారి జీవితాల్లో ఆశాదీపంగా నిలిచారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అనంతనగర్ గురుకుల పాఠశాలలో బుధవారం పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో బిలీప్ హాస్పిటల్ సహకారంతో విద్యార్థినులకు ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ శిబిరంలో బిలీప్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సత్య ప్రసన్న, డాక్టర్ సుజాత విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన రక్త పరీక్షలు చేశారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాలికలకు తగిన వైద్య సలహాలు అందించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మందులు అయిపోయిన తర్వాత కూడా అవసరమైన విద్యార్థినులు ఆసుపత్రికి వచ్చి ఉచితంగా మందులు పొందవచ్చని రమా జ్యోతి హామీ ఇచ్చారు. వైద్య శిబిరం నిర్వహించడంతోనే తన బాధ్యత ముగిసిందని భావించకుండా విద్యార్థినులతో ఆత్మీయంగా మమేకమయ్యారు రమా జ్యోతి. మధ్యాహ్న భోజన సమయంలో చిన్నారులతో కలిసి భోజనం చేస్తూ వారితో సరదాగా ముచ్చటించారు. వారి సమస్యలు, అవసరాలు, అభిరుచులను తెలుసుకుంటూ రోజంతా వారితో గడిపారు. సుమారు 350 మంది విద్యార్థినులకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థినులు తమకు సౌండ్ బాక్స్ స్పీకర్, చల్లని నీటి కోసం ఫ్రిజ్ అవసరమని కోరగా, వాటిని అందజేస్తానని రమా జ్యోతి హామీ ఇచ్చారు. మందుల అవసరం ఉన్నప్పుడు తమ ఆసుపత్రిని సంప్రదించవచ్చని భరోసా కల్పించారు. దీంతో విద్యార్థినుల్లో ఆనందం వెల్లివిరిసింది. గురుకుల పాఠశాలలో గత సంవత్సరం పదో తరగతిలో ప్రథమ ర్యాంకులు సాధించిన ఇద్దరు విద్యార్థినులతో పాటు తల్లిదండ్రులు లేని మరో ముగ్గురు విద్యార్థినులను గుర్తించి మొత్తం ఐదుగురికి ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున రూ.25 వేల ఆర్థిక సహాయం అందించారు. ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు ఆపన్నులైన చిన్నారులకు అండగా నిలవాలనే గొప్ప ఆలోచనతో అందించిన ఈ సహాయం విద్యార్థినుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా రమా జ్యోతి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థిని జీవితంలో ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగం సాధించి జీవితంలో స్థిరపడే వరకు వివాహం గురించి ఆలోచించకుండా, ముందుగా తమ కాళ్లపై తాము నిలబడే స్థాయికి ఎదగాలని హితవు పలికారు. బాగా చదువుకుని ఆర్థికంగా స్థిరపడితే జీవితంలో ఎన్నో సమస్యలను అధిగమించవచ్చని, ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడి సంతోషకరమైన జీవితాన్ని నిర్మించుకోవచ్చని తెలిపారు. పేదరికాన్ని చూసి వెనుకడుగు వేయకుండా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. పేద విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం, అవసరమైన మందులు పంపిణీ చేయడం, ప్రతిభావంతులకు నగదు ప్రోత్సాహకాలు అందించడం, తల్లిదండ్రులు లేని చిన్నారులకు ఆర్థిక అండగా నిలవడం, పాఠశాల అవసరాలను తీర్చేందుకు ముందుకు రావడం వంటి సేవలను పేరెంట్స్ కమిటీ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా బిలీప్ హాస్పిటల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రమా జ్యోతిని శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. పేద విద్యార్థినుల విద్యాభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణకు భవిష్యత్తులోనూ తన సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ దుర్గా, హెల్త్ టీచర్ దివ్య, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ గోపి నాగలక్ష్మి, కమిటీ సభ్యులు దుబ్బాకుల శ్రీనివాసరావు, తంగిరాల నరసింహారావు, బొడ్డు నాగరాజు, పెద్దపాక సైదులు, రాంబాబు, భరత్, అర్చన, రజిని తదితరులు పాల్గొన్నారు.

పెద్దగోపవరం లో చేయూత పెన్షన్ల పంపిణీ



మండల పరిధిలోని పెద్ద గోపవరం గ్రామంలో నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్లు మంజూరి పత్రాలు పంపిణీ కార్యక్రమం సర్పంచ్ లక్కిరెడ్డి చెన్నమ్మ గ్రామ శాఖ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు ఎర్రుపాలెం మండల అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి శీలం వెంకటరామిరెడ్డి కుడుములు గాంధీ నారాయణ రెడ్డి లక్కిరెడ్డి కృష్ణారెడ్డి మాజీ గ్రామ అధ్యక్షుడు యన్నం వెంకటేశ్వర రెడ్డి యరమల వెంకటనారాయణ రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుంకర నాగరాజు యూత్ కాంగ్రెస్ నాయకులు ఏడోవార్డ్ నెంబర్ ఇనపనూరు భాస్కర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి మంజూరైన పత్రాలను అందజేసినారు

మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది లతీఫ్ భట్ హతం

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక పోరులో భద్రతా బలగాలు కీలక విజయాన్ని సాధించాయి. లష్కరే తయ్యిబాకు చెందిన మోస్ట్ వాంటెడ్ కమాండర్ లతీఫ్ భట్‌ను భద్రతా దళాలు హతమార్చాయి. కశ్మీర్‌లో క్రియాశీలంగా ఉన్న చివరి స్థానిక లష్కరే తయ్యిబా ఉగ్రవాదిగా భావిస్తున్న అతడి కోసం భద్రతా సంస్థలు కొంతకాలంగా గాలిస్తున్నాయి. ఇటీవల కుల్గాం జిల్లాలో సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై జరిగిన కాల్పుల ఘటనలో అతడి ప్రమేయం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలు అతడి ఆచూకీని గుర్తించి మట్టుబెట్టాయి.

మసీదులో తలదాచుకున్న ఉగ్రవాది

లతీఫ్ భట్ భద్రతా బలగాల నుంచి తప్పించుకునే క్రమంలో ఓ మసీదులోకి ప్రవేశించినట్లు పోలీసులు వెల్లడించారు. అతడిని బయటకు తీసుకొచ్చేందుకు అధికారులు తొలుత లొంగుబాటుకు అవకాశం కల్పించారు. వీడియో కాల్ ద్వారా సంప్రదించి ఆయుధాలు విడిచిపెట్టి లొంగిపోవాలని కోరారు. లొంగిపోతే ఎలాంటి హాని జరగకుండా చూస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. అయితే అధికారుల విజ్ఞప్తిని అతడు తిరస్కరించడంతో భద్రతా బలగాలు ఆపరేషన్ కొనసాగించాయి. చివరకు అతడిని హతమార్చాయి. ఈ ఘటనలో మసీదుకు ఎలాంటి నష్టం జరగలేదని పోలీసులు స్పష్టం చేశారు.

నవంబర్ 16న తప్పించుకుని.. చివరకు హతం

కుల్గాం జిల్లాలోని లారూ ప్రాంతంలో నవంబర్ 16న భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో లతీఫ్ భట్ బుల్లెట్ గాయాలతో తప్పించుకున్నట్లు సమాచారం. ఇదే ఆపరేషన్‌లో మరో ఉగ్రవాది ఉమర్ నాసిర్ దార్ హతమయ్యాడు. దీంతో లతీఫ్ కోసం భద్రతా బలగాలు గాలింపును మరింత ముమ్మరం చేశాయి. సైన్యం, సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసులు సంయుక్తంగా అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. చివరకు అతడి కదలికలను గుర్తించి చుట్టుముట్టాయి.

గాయాన్ని నిర్లక్ష్యం చేస్తే కాలు కోల్పోయే ప్రమాదం

మధుమేహం ఉన్నంత మాత్రాన కాలు కోల్పోయే పరిస్థితిలేదు

'యశోద'లో మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఆధునిక వైద్యం

యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ) వాస్కులర్ సర్జన్, ఎండోవాస్కులర్ సర్జన్ డాక్టర్ ఎస్. శ్రీకాంత్ రాజు

ఖమ్మం అర్బ: (ప్రజా జ్యోతి) నవంబర్:18: మధుమేహం (డయాబెటిస్).. నేడు ఎంతోమందిని వేధిస్తున్న దీర్ఘకాలిక ఆరోగ్య సమస్య. అయితే మధుమేహం ఉందని తెలిసినవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవడంపైనే ఎక్కువ శ్రద్ధ చూపుతూ, పాదాల ఆరోగ్యాన్ని మాత్రం చాలాసార్లు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ నిర్లక్ష్యమే కొన్నిసార్లు జీవితాంతం బాధించే పరిస్థితులకు, చివరకు కాలు కోల్పోయే ప్రమాదానికి దారితీయవచ్చని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా డయాబెటిస్ బాధితుల్లో కనిపించే పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పీఏడీ)పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని సీనియర్ కన్సల్టెంట్ వాస్కులర్ సర్జన్, ఎండోవాస్కులర్ సర్జన్, యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ యూనిట్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. శ్రీకాంత్ రాజు సూచించారు. ఖమ్మంలోని యశోద సెంటర్లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ఎస్. శ్రీకాంత్ రాజు మాట్లాడుతూ.. మధుమేహ బాధితుల్లో కాళ్లు, పాదాలకు రక్తాన్ని సరఫరా చేసే ధమనులు క్రమంగా ఇరుకుగా మారడం, మూసుకుపోవడం వల్ల పీఏడీ సమస్య తలెత్తుతుందని వివరించారు. దీనివల్ల పాదాలకు అవసరమైనంత రక్తం, ఆక్సిజన్ అందక కణజాలం దెబ్బతినే



ప్రమాదం ఉందన్నారు. సాధారణంగా చిన్న గాయం ఏర్పడినా కొద్ది రోజుల్లో మానిపోతుంది. కానీ మధుమేహం, రక్తప్రసరణ లోపం ఉన్నవారిలో అదే గాయం మానకుండా పుండుగా మారి, ఇన్ఫెక్షన్‌కు దారితీయవచ్చని 'యశోద' లో అత్యాధునిక వైద్యంతో కంట్రోల్ చేయవచ్చని తెలిపారు. మధుమేహం వల్ల నరాలు దెబ్బతినే పరిస్థితిని డయాబెటిక్ న్యూరోపతి అంటారని, ఈ సమస్య ఉన్నవారికి పాదాల్లో గాయం అయినా, ముల్లు గుచ్చుకున్నా, బొబ్బ ఏర్పడినా నొప్పి తెలియకపోవచ్చని డాక్టర్ శ్రీకాంత్ రాజు వివరించారు. దీంతో చిన్న గాయాన్ని కూడా గుర్తించకుండా రోజులు గడిపేస్తారని, అప్పటికే అది తీవ్రమైన పుండుగా మారే ప్రమాదం ఉందన్నారు. రక్తప్రసరణ తగ్గడం, ఇన్ఫెక్షన్ తోడవడం వల్ల పరిస్థితి మరింత విషమించి, కొన్ని సందర్భాల్లో కాలు, పాదంలోని భాగాన్ని తొలగించాల్సిన దుస్థితి ఏర్పడవచ్చని హెచ్చరించారు. పీఏడీని ప్రారంభ దశలో గుర్తించేందుకు వైద్యుల సూచన మేరకు కాళ్ల రక్తప్రసరణను అంచనా వేసే యాంకిల్ బ్రాకియల్ ఇండెక్స్ (ఏబీఐ), డాప్లర్ అల్ట్రాసౌండ్ వంటి పరీక్షలు ఉపయోగపడతాయని తెలిపారు. సమస్య తీవ్రతను బట్టి మందులు, జీవనశైలి మార్పులు, యాంజియోప్లాస్టీ వంటి ఆధునిక చికిత్సలు యశోదలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. రక్తనాళాల్లో ఏర్పడిన అడ్డంకులను తొలగించి రక్తప్రసరణను మెరుగుపరిచే చికిత్సలతో అనేక సందర్భాల్లో పాదాలను, కాళ్లను కాపాడుకునే అవకాశం ఉంటుందన్నారు. మధుమేహం ఉన్నంత మాత్రాన కాలు కోల్పోవాల్సిన పరిస్థితి రాదని, సరైన జాగ్రత్తలు, క్రమం తప్పని వైద్య పరీక్షలు, సకాలంలో చికిత్సతో అనేక తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని డాక్టర్ శ్రీకాంత్ రాజు స్పష్టం చేశారు. పాదాల్లో వచ్చే చిన్న మార్పును కూడా నిర్లక్ష్యం చేయకుండా గుర్తించడం ఎంతో ముఖ్యమన్నారు. ఒక చిన్న గాయం కారణంగా నడవలేని పరిస్థితి రావడం, కుటుంబ సభ్యులపై ఆధారపడాల్సి రావడం బాధాకరమని పేర్కొంటూ, ప్రతి మధుమేహ బాధితుడు తన పాదాలను తన ఆరోగ్య బాధ్యతలో భాగంగా భావించాలని సూచించారు. ముందస్తు అవగాహన, అప్రమత్తత, సకాలంలో చికిత్సతో కాళ్లను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ యూనిట్ మేనేజర్లు శ్రీకాంత్, దుగ్గిరాల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఆక్వాన్ తుఫాను పూర్తిగా ఖమ్మం జిల్లాలో కేంద్రీకృతమైందని సమాచారం ఉన్నప్పటికీ, ప్రస్తుత సమాచారం ప్రకారం (బుధవారం మ. 2.00 గంటల) అట్టి తుఫాన్ ఒరిస్సా, ఛత్తీస్ గడ్ వైపు దారిమల్లిందని తెలిసిందని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు.బుధవారం జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దార్లతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తుఫాను ముందస్తు చర్యలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ, ఆక్వాన్ తుఫాన్ ఒరిస్సా , ఛత్తీస్ గడ్ లవైపు దారి మళ్లినందున జిల్లాపై తుఫాన్ ప్రభావం కొంత తక్కువగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ, ఈ నెల 20, 21 తేదీల్లో భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ హెచ్చరికలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.అధికారులు,సిబ్బంది ఎవరూ కూడా హెడ్‌క్వార్టర్స్ విడిచి వెళ్లకూడదని కలెక్టర్ తెలిపారు.ఇప్పటికే మంజూరైన ఏవైనా సెలవులు ఉంటే వాటిని వెంటనే రద్దు చేసుకోవాలని అన్నారు. వరద నియంత్రణ ప్రొటోకాల్స్ అందరూ విధిగా పాటించాలని స్పష్టం చేశారు.రోడ్లపై ఎక్కడైనా నీరు పొర్లుతున్నా, లోతైన వంతెనలు లేదా కల్వర్టులు నీట మునిగినా వెంటనే ఆయా మార్గాలను బ్లాక్ చేసి ట్రాఫిక్ నిలిపివేయాలని కలెక్టర్ అన్నారు. స్థానిక తహశీల్దార్లు, ఎంపీడీవోలు,ఇతర అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు.గాలి వానలకు చెట్లు లేదా కొమ్మలు విద్యుత్ తీగలపై పడిపోతే వాటిని వెంటనే తొలగించడానికి ఉడ్ కట్టర్స్, ట్రీ కట్టర్స్ వంటి పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ లైన్ల పునరుద్ధరణకు పూర్తి సన్నద్ధతతో సిద్ధంగా ఉండాలన్నారు.మత్స్యకారులు ఎవరు కూడా



చెరువులు,కుంటలు, వాగుల వైపు చేపల వేటకుగాని, ఈత కొట్టడానికి గానీ వెళ్లకూడదని మత్స్యశాఖ ద్వారా గట్టిగా హెచ్చరించాలని, సోషల్ మీడియాలో ఇన్స్టాగ్రామ్ ,రీల్స్ మొదలైన వాటిలో రీల్స్ చేయడం కోసం ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లరాదని, దీనిపై అధికారులు నిఘా పెట్టాలని ఆదేశించారు. పరిస్థితిని బట్టి అవసరమైన చోట సహాయక చర్యల కోసం ఈ నెల 21, 22 తేదీల్లో ఎన్‌డీఆర్ఎఫ్,ఎస్టీఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ అన్నారు.పరిస్థితి తీవ్రతను బట్టి, స్థానిక పరిస్థితుల ఆధారంగా పాఠశాలలకు, విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించే పూర్తి అధికారం జిల్లా విద్యా శాఖ అధికారి, సంక్షేమ విద్యా సంస్థల అధికారులకు ఇస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా వుంటూ, అధికార యంత్రాంగానికి సహకరించి,తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.